# బీఆర్ఎస్‌తోనే ముస్లింల సంక్షేమం

- పేదల కోసం వసతి గృహాలు ఏర్పాటు చేశాం
- మంత్రి గంగుల కమలాకర్

కలెక్టరేట్, అక్టోబర్ 21 : రాష్ట్రంలో ముస్లింల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని, రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. పట్టణ ముస్లింల కోసం కొత్తపల్లి శివారులో మినీ హజ్ హౌజ్, ఈద్గాల నిర్మాణం కోసం పదెకరాల స్థలం కేటాయించిన సందర్భంగా, ముస్లిం స్వచ్ఛంద సంస్థల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మంత్రిని ఆత్మీయంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారినుద్దేశించి మంత్రి మాట్లాడారు. ఎంఐఎం శాసనసభా పక్ష నాయకుడు అక్బరుద్దీన్ ఓవైసీ విజ్ఞప్తితో రాష్ట్ర వ్యాప్తంగా ఈద్గా, మినీ హజ్ హౌజ్, ముస్లిం షాదీ ఖానా, కమ్యూనిటీ హాళ్లు, స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కేంద్రాల నిర్మాణం కోసం వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. హైదరాబాద్ నడిబొడ్డున నాంపల్లిలో అనీసుల్ గుర్బా భవనాన్ని నిర్మించి, పేదల కోసం ప్రభుత్వ పరంగా వసతి గృహం ఏర్పాటు చేసిన ప్రభుత్వం బీఆర్ఎస్ మాత్రమేనని గుర్తు చేశారు. గడచిన ఏడు దశాబ్దాల్లో ముస్లింల సంక్షేమం కోసం ఏ ప్రభుత్వం పాటు పడలేదని, కాంగ్రెస్ హయాంలో మత ఘర్షణలు, ముస్లింలు అంటే చిన్నచూపు చూడటమే తప్ప ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ఎంఐఎం ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో వేలాది ఎకరాల వక్ఫ్ భూములు కబ్జాకు గురయ్యాయని ఆరోపించారు. ముస్లింలను మోసం చేసిన కాంగ్రెస్‌కు ఓట్లడిగే హక్కులేదన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ దొడ్డిదారిన గెలిచేందుకు కులాలు, మతాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు ప్రణాళిక రూపకల్పన చేస్తోందని మండిపడ్డారు. ఆ పార్టీ కుట్రలను తిప్పికొట్టేందుకు ముస్లిం మైనార్టీలంతా కలిసికట్టుగా ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. ఈద్గా, మినీ హజ్ హౌజ్ నిర్మాణం కోసం వివాదాలు లేని భూమిని ముస్లింలకు అందించేందుకు కృషి చేసిన మంత్రి గంగుల కమలాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం మంత్రిని గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సన్ని మర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు హఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ పాల్గొన్నారు.




కావలెను




★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

వర్కర్స్ కావలెను

★స్టార్ మెన్స్ పార్లర్‌లో పనిచేయుటకు ఇద్దరు లేదా ముగ్గురు వర్కర్స్ కావలెను. జీతం: 12 వేల నుండి 18 వేల వరకు ఇవ్వబడును. కళాభారతి ఎదురుగా , కరీంనగర్ సెల్: 9985228626
NTK-316662

BUSINESS OFFER



★ప్రముఖ కంపెనీలో.. ఇన్వెస్ట్‌మెంట్ పార్ట్‌నర్‌గా నెలకు మీ పెట్టుబడిపై 10% డివిడెండ్, ప్రతిరోజు ఆదాయం, 24/7 any time బ్యాంక్ ద్వారా విత్ డ్రా. Free ట్రైనింగ్: 9392870811.
NT-318050-All

PLOT FOR SALE



★Hyd., బాలానగర్ మండలం, ద్వారకామాయి ఆఫీసర్స్ కాలనీలో 300 Sq.yds. ఓపెన్ ప్లాట్ W/F (45'x60), పక్కా టైటిల్, LRS 6 నెలలు టైమ్, డైరెక్ట్ ఓనర్. Cont: 9441922102.
NT-081

CHANGE OF NAME

★I, SHERI SHIREESHA, D/o. Sheri Mallaiah, R/o. 2-20, Haridas Nagar, Padira, Yellareddypet, Rajanna Sircilla, TS, have Changed My Name as UPPULA SHIRISHA, W/o. Uppula Rakesh.
NT-320791

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.




# సంక్షేమ పథకాలపై చర్చ జరపాలి

- 3 గంటలు కరెంట్ ఇద్దామన్న కాంగ్రెస్‌కు ఓటేద్దామా..?
- 24 గంటలు కరెంట్ ఇస్తున్న కారు గుర్తుకు ఓటేద్దామా..?
- ప్రజలు ఆలోచన చేయాలి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి వినోద్‌కుమార్
- మేడిపల్లిలో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

మేడిపల్లి, అక్టోబర్ 21: కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై గ్రామాల్లో చర్చ జరపాలని, బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బోయినపల్లి వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. మూడు గంటలు కరెంట్ ఇద్దామన్న కాంగ్రెస్‌కు ఓటేద్దామా..? 24 గంటలు కరెంట్ ఇస్తున్న కారు గుర్తుకు ఓటేద్దామా..? అని ప్రజలు ఆలోచన చేసి ఓటేయ్యాలని సూచించారు. మేడిపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యాలయాన్ని శనివారం వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుతో కలసి బోయినిపెల్లి వినోద్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కొట్లాడి తెచ్చుకున్నామని గుర్తు చేశారు. పదేండ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించుకున్నామని, తెలంగాణ వస్తే కరెంట్ తీగలపై బట్టలు ఆరేసుకుంటారని ఎద్దేవా చేశారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 7,770 మెగావాట్లు కరెంట్ ఉండగా, ఇప్పుడు 86 వేల మెగావాట్లకు పెంచి నాణ్యమైన కరెంట్‌ను సరఫరా చేస్తున్నామన్నారు. పక్కనే ఉన్న కర్ణాటకలో కాంగ్రెస్ ఎన్ని గంటల కరెంట్ ఇస్తుందో జీవన్‌రెడ్డిని అడగాలన్నారు. 75 ఏండ్లలో గోదావరిపై పోచంపాడు ప్రాజెక్ట్ ఒక్కటే కట్టారని, నేడు కాళేశ్వరం, ఎల్లంపల్లి, అన్నారం, సమ్మక్క - సారక్క ప్రాజెక్ట్ కట్టామని, సీతమ్మ ప్రాజెక్ట్ కడుతున్నామని చెప్పారు. జ్యోతిరావు పూలె పాఠశాలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఒక్క సీటుకు ₹ లక్షా 25 వేలు ఖర్చు పెడుతున్నామన్నారు. కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల, రామగుండం జిల్లాలో మెడికల్ కాలేజ్‌లను ఏర్పాటు చేసి నిరుపేద విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ₹20 లక్షలతోపాటు విమాణం టికెట్ ఇచ్చి అమెరికాలో చదవడానికి సహకారమందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఆరోగ్యశ్రీని ₹15 లక్షలకు పెంచామన్నారు. నిమ్స్‌ను 3 వేల పడకల దవాఖానగా మార్చారని తెలిపారు. ఒంటరి మహిళలను గుర్తించి పింఛన్‌ను అందజేస్తున్నామన్నారు. రైతు కూలీలకు కూడా రైతుబీమా వర్తించేలా ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. అనాథ పిల్లల భవిష్యత్తు బాగుండాలని కమిటీ వేశామన్నారు. కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్ రావు, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, సర్పంచ్ ద్యావనపల్లి అభిలాశ్, ఎంపీటీసీలు మకిలి దాస్, ఆర్బీఎస్ జిల్లా కార్యవర్గ సభ్యుడు కాటిపెల్లి శ్రీపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, నాయకులు దోనకంటి వంశీరావు, రావు శ్రీనివాస్‌రావు, అంగడి ఆనంద్‌కుమార్, అంకం విజయసాగర్, నెల్లుట్ల ప్రభాకర్, ఉత్కం శంకర్‌గౌడ్, తోకల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో చోరీ

- ఐదు క్వార్టర్స్‌లో సోదాలు

జ్యోతినగర్, అక్టోబర్ 21: రామగుండం ఎన్టీపీసీకి చెందిన ఉద్యోగుల నివాస టౌన్‌షిప్‌లో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు చోరికి పాల్పడ్డారు. దసర పండుగ సెలవులతో స్వగ్రామాలకు వెళ్లిన ప్రవేటు స్కూల్ ఉపాధ్యాయుల నివాస క్వార్టర్స్ టార్గెట్‌గా దొంగలు బీ 9 బ్లాక్‌లో ని 209, 109, 193, 147, 145కు చెందిన ఐదు క్వార్టర్స్‌లో చోరబడి సోదాలు చేయగా ఏమి లభించలేదు. ఎన్టీపీసీ ఎస్ఐ జీవన్ తెలిపిన వివరాల ప్రకారం సెయింట్‌క్లేర్ పాఠశాల ఉపాధ్యాయులు నజీమబేగ్, ప్యాట్రీన్, సచ్‌దేవ స్కూల్ క్లర్కు సమీరా సుల్తానా, రోజ, బీహెచ్‌ఈఎల్ కంపెనీలో పనిచేసే ఆర్‌కె మధుకర్ క్వార్టర్స్‌లో దొంగలు తెలివిగా గ్లజ్‌లు ధరించి కట్టర్‌తో తాళం కట్‌చేసి చోరబడ్డారు. ఈ చోరిలో సమీనా సుల్తానాకు చెందిన క్వార్టర్‌లో బంగారు రింగ్‌ను దొంగలు ఎత్తికేళ్లారు. క్లుస్‌టీమ్‌తో ఎస్ఐ విచారణ చేపట్టారు.

# ఉమ్మడి జిల్లాలో రూ. 36 లక్షలు సీజ్

- వేర్వేరు చోట్ల నగదు పట్టివేత
- కాంగ్రెస్ నేత కారులో నోట్ల కట్టలు

హుజూరాబాద్‌రూరల్/సారంగాపూర్/ జగిత్యాల కలెక్టరేట్/కోరుట్ల/ధర్మపురి రూరల్/ చందుర్తి/ వే ములవాడ రూరల్/బోయినపల్లి, అక్టోబర్21: ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ₹36 లక్షల నగదును పోలీసులు పట్టుకున్నారు. శనివారం ఉమ్మడి జిల్లాలోని వేర్వేరు చోట్ల నగదు పట్టుకుని సీజ్ చేశారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం పరకాల క్రాస్ రోడ్డులోని చెక్ పోస్టువద్ద టౌన్ సీఐ రమేశ్ ఆధ్వర్యంలో ₹ 8లక్షల96వేలను పట్టుకున్నారు. పెద్దపాపయ్యపల్లికి చెందిన సదాశివ్ బైక్‌పై తీసుకెళ్తుండగా పట్టుబడ్డారు. జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్ మండలం పోచంపేటలో ఎస్ఐ తిరుపతి ఆధ్వర్యంలో ₹4లక్షల 30వేలు పట్టుకున్నారు. గ్రామానికి చెందిన శీలం లలిత ఆటోలో ₹4లక్షల 30వేలు తరలిస్తుండగా పట్టుబడ్డారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ₹ 10.85లక్షల నగదును సీజ్ చేసినట్లు టౌన్ సీఐ నటేష్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని గంజ్ రోడ్‌లో శనివారం రాత్రి వాహనాలు తనిఖీ చేస్తుండగా, ఓ వ్యక్తి వద్ద నగదుతో పాటు బంగారంను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కోరుట్లలో బైక్‌ఐ ఓ వ్యక్తి ₹ 4.50 లక్షల నగదును తీసుకెళ్తుండగా, ఎస్ఐ కిరణ్‌కుమార్ పట్టుకున్నారు. అలాగే పట్టణంలోని అల్లమయ్య గుట్ట కాలనీ సమీపంలో ఓ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. ధర్మపురి మండలం రాయపట్నం వద్ద ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్‌పోస్టు వద్ద ₹ 2,63,700 నగదును పట్టుకున్నట్లు ఎస్ఐ దత్తాద్రి తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని మూడపల్లి పోచమ్మ ఆలయం వద్ద ₹5 లక్షల 90 వేలు స్వాధీనం చేసుకున్నారు. ఆసిరెడ్డిపల్లికి చెందిన ఓ వ్యక్తి వేములవాడ నుంచి కారులో వస్తుండగా అతడి వద్ద ₹లక్షా యాభై వేలు స్వాధీనం చేసుకున్నారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపెల్లి వద్ద ఓ వ్యక్తి వద్ద ₹1.50 లక్షలు పట్టుబడ్డాయి. బోయినపల్లి మండలం కొదురుపాక అడ్డ రహదారి వద్ద చెక్‌పోస్టులో ₹1,88,600 నగదు పట్టుబడినట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి గంగా తిలక్ తెలిపారు. వేములవాడ మండలం కొడిముంజకు చెందిన ఎడ్ల వికాస్ వద్ద నగదు పట్టుబడగా, కరీంనగర్‌కు డీఆర్డీవో కార్యాలయానికి పంపించినట్లు ఆయన చెప్పారు.

### కాంగ్రెస్ నేత కారులో నోట్ల కట్టలు

### చందుర్తిలో రూ.5.90 లక్షలు సీజ్

చందుర్తి, అక్టోబర్ 21: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు నిర్వహిస్తున్న తనిఖీల్లో కాంగ్రెస్ నాయకుల వాహనాల్లో నోట్ల కట్టలు బయటపడుతున్నాయి. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు తరలిస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ఆయా గ్రామాలకు భారీగా నగదు చేరిందన్నది విశ్వసనీయ సమాచారం. కాగా, శనివారం వెలుగుచూసిన ఘటన అనుమానాలకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. శనివారం చందుర్తి మండలంలోని మూడపల్లి వద్ద సీఐ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. కార్లు, ద్విచక్ర వాహనాలను నిశితంగా పరిశీలించారు. అనుమానితులను విచారించి వదిలిపెట్టారు. కాగా, శనివారం రుద్రంగి నుంచి వేములవాడ వైపు వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ భర్త వేల్పుల దేవస్వామి కారును తనిఖీ చేయగా రూ.4.40 లక్షలు పట్టుబడ్డాయి. పట్టుబడిన వాహనంలో నోట్ల కట్టలు వెలుగుచూడటం సర్వత్రా చర్చనీయాంశమైంది. అలాగే, ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాదిరెడ్డి రవీందర్‌రెడ్డి వేములవాడ నుంచి ఆశిరెడ్డిపల్లికి వెళ్తుండగా రూ.1.50 లక్షలు పట్టుకున్నారు. పట్టుకున్న నగదును ఫ్లయింగ్ స్క్వాడ్‌కు అప్పగించినట్లు ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తెలిపారు. అయితే, ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్‌టీ బృందాలు పక్కాగా తనిఖీలు చేస్తున్న విషయం విదితమే.

# కాంగ్రెస్‌ను నమ్మద్దు.. ఆగం కావద్దు

- మ్యానిఫెస్టోకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు
- జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్

రాయికల్, అక్టోబర్ 21: కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ఆగం కావొద్దని జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ సూచించారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, పార్టీ మ్యానిఫెస్టోకు ఆకర్షితులై ప్రజలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. రాయికల్ మండల ఇటిక్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి చెందిన ఇద్దరు బీజేపీ సింగిల్ విండో డైరెక్టర్లు, ఇటిక్యాల గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులతో పాటు గ్రామానికి చెందిన అన్ని కులాలకు సంబంధించిన 300 మంది రైతులు, మహిళలు, యువకులు, అలాగే వస్తాపూర్ గ్రామానికి చెందిన గడ్డం తిరుపతిరెడ్డి, అయన కుమారుడు దీపక్‌రెడ్డి, కిష్టంపేటకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సిరిపురం సత్తయ్య శనివారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఆయన కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. దండగ అనుకున్న వ్యవసాయ రంగాన్ని తెలంగాణలో పండగలా మార్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. ₹4కోట్లతో మండల వ్యాప్తంగా ఐదు చెక్ డ్యాములను నిర్మించామన్నారు. ₹9.5 కోట్లతో రామారావుపల్లెకు వెళ్లే రహదారిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టమన్నారు. బీడీ కార్మికులు, గీతా కార్మికులకు పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే అన్నారు. గ్రామంలో 227 మంది ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశామన్నారు. ప్రతి నెలా పెన్షన్ల రూపంలో గ్రామానికి ₹21 లక్షలను ఇస్తున్నామన్నారు. 600 మంది బీడీ కార్మికులకు బీడీ పెన్షన్ ఇస్తున్నామన్నారు. 2,200 మంది రైతులకు రైతు బంధు పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. అనంతరం గ్రామంలోని దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రమాదవశాత్తు గాయపడిన 7వ వార్డు సభ్యుడు రాజేందర్ భార్యను, అలాగే స్వర్గం రాజారాంను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణిసురేందర్ నాయక్, జడ్పీటీసీ అశ్వినిజాదవ్, పార్టీ మండలాధ్యక్షుడు కోల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి తలారి రాజేశ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు దొంతి నాగరాజు, సర్పంచ్ సామళ్ల లావణ్య వేణు, గ్రామ శాఖ అధ్యక్షుడు కోడిపల్లి స్వామిరెడ్డి, ఇటిక్యాల బీఅర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, గ్రామ సీనియర్ నాయకులు ఉత్కం సాయగౌడ్, కొల్లూరి వేణురొట్టె శ్రీనివాస్, జోగిని పెల్లి నారాయణరెడ్డి, కొక్కెర, చంద్రశేఖర్, సోమన్న, వేల్పుల లక్ష్మణ్, సిరికొండ రాజేందర్, రఘునాథ్, పోతుగంటి శ్రీనివాస్ గౌడ్, రుక్కుబాయ్, సింగిల్ విండో డైరెక్టర్లు కళ్ళ భూమక్క, గుండ చంద్రమౌళి పాల్గొన్నారు.